జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 5 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 4

## ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధే మా లక్ష్యం

- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్



**చర్ల, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం, బత్తిన పల్లి రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు.సి ఆర్ పీ ఎఫ్ 141బియెన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్,చర్ల సీఐ రాజు వర్మ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో

మిగతా 2 లో...



2 లో..

# ప్రతి రైతు ఆనందంగా ఉండాలన్నదే నా కోరిక

- ఆయిల్ ఫామ్ పంటతో రైతుకు ఆర్థిక భరోసా కలుగుతుంది
- ప్రభుత్వం అండగా ఉంటుంది
- దేశంలో 13 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు అవుతుంది
- మన తెలుగు రాష్ట్రాల్లోనే 10 లక్షల ఎకరాల్లో సాగు
- తెలంగాణ రాష్ట్రంలో మరో 15 లక్షల ఎకరాల్లో పామాయిల్ పంటను సాగు చేసేలా ప్రణాళిక
- టన్ను రూ. 25 వేల మద్దతుధర కోసం కృషి చేస్తాం
- ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సాగుతో మరిన్ని లాభాలు
- ఆయిల్ ఫాం సాగు విస్తరణ కోసం ప్రతి మండలంలోని రైతు సమావేశాలు నిర్వహిస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి పాలనలో .1.50లక్షల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేశాం..... రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల
- భూమి ఉంటే చాలు ప్రతి ఒక్కరికి ఆయిల్ ఫామ్ మొక్కలు అందేలా ఏర్పాటు
- ఆయిల్ ఫామ్ పై అవగాహనతో అధిక లాభాలు పొందుదాం..అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే
- పామాయిల్ పంటపై వ్యతిరేక ప్రచారాలు చేయొద్దు... ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



## మావోయిస్టులతో ఎలాంటి చర్చలు ఉండవు...

### కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా

**చర్ల, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో ఇంకా కొంత పని మిగిలి ఉంది అని శనివారం అమిత్ షా నక్సలిజానికి వ్యతిరేకంగా చేసిన పెద్ద ప్రకటన జగదల్పూర్ లో మావోయిస్టు ల శాంతి చర్చలను బహిరంగంగా తిరస్కరించారు . కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం మావోయిస్టులతో చర్చల అవకాశాన్ని తోసిపుచ్చారు. వారు లొంగిపోయి బస్తర్ అభివృద్ధిలో పాల్గొనాలని ఆయన స్పష్టంగా చెప్పారు. జగదల్పూర్ లోని లాల్ బాగ్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన బస్తర్ దసరా జానపద ఉత్సవం స్వదేశీ మేళా కార్యక్రమంలో ఆయన ఈ విషయం చెప్పారు. దీనితో పాటు, 2026 మార్చి 31 నాటికి దేశం నుండి నక్సలిజం నిర్మూలించబడుతుందని అమిత్ షా అన్నారు. బస్తర్ శాంతికి భంగం కలిగించే వారికి భద్రతా దళాలు ఆయుధాల సహాయంతో తగిన సమాధానం ఇస్తాయని హోంమంత్రి అన్నారు. బస్తర్ ప్రాంత ప్రజలను ఉద్దేశించి షా మాట్లాడుతూ, మీ గ్రామాల యువత ఆయుధాలు విడిచిపెట్టి జన జీవన స్రవంతిలో చేరి బస్తర్ అభివృద్ధిలో పాల్గొనాలని నేను గిరిజన సోదరులు సోదరీమణులందరికీ చెప్పాలనుకుంటున్నాను అని అన్నారు. కొంతమంది చర్చల గురించి మాట్లాడుతారు నేను మరోసారి

మిగతా 2 లో...

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం




**ఇల్లెందు,. అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:** మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరుగుతుందని హెల్ప్ ఎవర్ ట్రీ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి వ్యతిరేకంగా పోరాటంలో భాగంగా నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక అవేర్నెస్ ప్రోగ్రాం పోస్టర్స్ను ఇల్లెందు డీఎస్పీ ఎన్. చంద్రభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ యువత జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్న హెల్ప్ ఎవర్ ట్రీ ఫౌండేషన్ సభ్యులను డీఎస్పీ ఎన్. చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఎవర్ ట్రీ సభ్యులు కారం శ్రావణ్, ఎన్జీఓ జనరల్ సెక్రెటరీ బొల్లి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో రైతులు ఆందోళన

- చేతికొచ్చిన పత్తి పంటలకు తీవ్ర నష్టం



**చంద్రుగొండ అక్టోబర్ 04 ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో శనివారం మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన పంటలు ఆగమై పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సరైన టైంలో యూరియా దొరకక అనేక అవస్థలు పడి పంటలను కాపాడుకుంటూ వస్తున్న రైతులకు భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ముఖ్యంగా మండల వ్యాప్తంగా పత్తి పంటను రైతులు విస్తారంగా సాగు చేశారు. ఇప్పుడిప్పుడే చేతికొస్తున్న పత్తి పంట భారీ వర్షానికి పూర్తిగా నేలరాలింది. అలాగే మొక్కజొన్న, వరి, వంగడాలు పూర్తిగా వంగిపోతున్నాయి. అధిక వర్షాలతో మిరప తోటలకు తెగుళ్లు వస్తాయేమోనని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులను ఆగమాగం చేస్తున్నాయి..

## ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధే మా లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)

కలిసి ఈ మూడు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా ,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ ,సి ఆర్ పీ ఎఫ్ 141బి యెన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్,చర్ల సీఐ రాజు వర్మ,ఎస్ ఐ నర్సిరెడ్డి ,ఎస్ ఐ కేశవ్ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఆయిల్ ఫామ్ హెల్పర్ సొసైటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆలపాటి



**అశ్వారావుపేట, అక్టోబర్ 04, ప్రజాజ్యోతి :** ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఎన్నికైనట్లు ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రకటించారు. దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామ సమీపంలోని జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల సమ్మేళన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన ఆలపాటి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు తెలిపారు.

# ప్రతి రైతు ఆనందంగా ఉండాలన్నదే నా కోరిక





**అశ్వారావుపేట, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:** ప్రతి రైతు ఆర్థికంగా నిలబడేందుకు పామాయిల్ పంటను సాగు చేయాలని, తద్వారా మంచి లాభాలను గడిస్తూ మంచి జీవితం గడపాలని కోరుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గంలోని దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామ సమీపంలో మద్దినేని కోటయ్య (వెంకట్ )ఆయిల్ ఫామ్ గార్డెన్ లో ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్నారు దేశవ్యాప్తంగా 13 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుతుందని అందులో మన తెలుగు రాష్ట్రాల్లోనే 10లక్షల ఎకరాల్లో సాగుతుందన్నారు. ఇప్పటికే లక్షన్నర కోట్ల రూపాయల విలువైన పామాయిల్ ను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాలలో మరో 15 లక్షల ఎకరాల్లో పామాయిల్ పంటకు భూములు అనుకూలంగా ఉన్నాయని ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రణాళికలు రూపొందించుకుందామన్నారు. ఆయిల్ ఫామ్ లో కోకో, జాజి, వక్క వంటి అంతర పంటలు సాగు చేస్తూ అదనపు లాభాలు పొందచ్చని, దీనిపై



ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యంగా ప్రతి మండలంలోనూ రైతు సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా నిలబడేందుకు ఆయిల్ ఫామ్ ను సాగు చేసేలా వారికి అవగాహన కల్పిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రారంభమైనప్పటి నుండి రైతు సంక్షేమానికే లక్షన్నర కోట్లు ఖర్చు చేశామని దేశంలోనే మరే ప్రభుత్వం ఇటువంటి ఘనత సాధించలేదన్నారు. అశ్వారావుపేటలో త్వరలోనే అత్యాధునిక టెక్నాలజీతో మరో ఫ్యాక్టరీ నిర్మించే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనన్నారు. కొందరు రైతులు సేంద్రియ పద్ధతుల్లో ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తున్నారని ఆ పంటలను కూడా ఇతర రైతులు పరిశీలించాలన్నారు. ఆయిల్ ఫామ్ టన్నుకు రూ.25వేలు మద్దతు ధర కావాలని కేంద్రంపై ఒత్తిడి తేస్తున్నామని చిన్న, సన్నకారు రైతులకు పామాయిల్ తోటలు వేసేందుకు ఉపాధి హామీ నిధులు ఖర్చు పెడుతున్నామన్నారు.పామాయిల్ సాగు చేస్తు ఆ చెట్ల ద్వారా ఆక్సిజన్ ఇస్తున్న రైతులకు కార్బన్ క్రెడిట్ ద్వారా నగదు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు.

### ఆయిల్ ఫామ్ పై అవగాహనతో అధిక లాభాలు పొందుదాం.. ఎమ్మెల్యే జారే

ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన పెంచుకుంటూ ప్రతి రైతు అధిక లాభాలను పొందుదామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు, గిరిజనేతరులకు భూమి ఉంటే చాలని వారికి అవసరమైన పామాయిల్ మొక్కలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సహకారంతో మన ప్రాంతంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తూ ముందుకెళ్దాం అన్నారు

### పామాయిల్ పంటపై వ్యతిరేక ప్రచారాలు చేయవద్దు.. ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

పామాయిల్ పంటను వేయటం వల్ల ప్రతి రైతు సంవత్సరానికి ఒక్క ఎకరానికి లక్షన్నర ఆదాయం పొందొచ్చని, అటువంటి అవకాశాలను రైతుకు అందించకుండా కొందరు వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నారని అటువంటివి మానుకోవాలని ఆయిల్ ఫేడ్ చైర్మన్ రాఘవరెడ్డి హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులు వేసుకునేందుకు పూర్తిగా సహకరిస్తుందని అవసరమైన ప్రతి చోటా ఫ్యాక్టరీలను సైతం నిర్మిస్తుందన్నారు. అందుకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ అసోసియేషన్ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో ఎలాంటి చర్చలు ఉండవు

(మొదటి పేజీ తరువాయి...)

స్పష్టం చేస్తున్నాను మన ప్రభుత్వాలు – ఛత్తీస్ గఢ్ కేంద్ర ప్రభుత్వం – బస్తర్ లో ప్రతి నక్సల్ ప్రభావిత ప్రాంతం అభివృద్ధికి అంకితభావంతో ఉన్నాయి అని ఇంకా చర్చలు జరపడానికి ఏమి ఉంది? అని మేము చాలా ఆకర్షణీయమైన లొంగుబాటు విధానాన్ని రూపొందించాము అని రండి మీ ఆయుధాలను వదిలివేయండి అని అన్నారు . మీరు ఆయుధ బలంతో బస్తర్ శాంతికి భంగం కలిగించడానికి ప్రయత్నిస్తే, మా సాయుధ దళాలు ప్రతిస్పందిస్తాయి అని మార్చి 31, 2026, ఈ దేశ నేల నుండి నక్సలిజానికి వీడ్కోలు పలికే తేదీగా నిర్ణయించబడింది అని బస్తర్ అభివృద్ధికి నక్సలిజం అతిపెద్ద అడ్డంకి అని కేంద్ర హోంమంత్రి అభివర్ణించారు . ఈ సమస్య వచ్చే ఏడాది నాటికి ముగుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఉదయం నేను దంతేశ్వరి మాయిని సందర్శించి పూజించాను అని మార్చి 31, 2026న మొత్తం బస్తర్ ప్రాంతాన్ని ఎర్ర ఉగ్రవాదం నుండి విడిపించడానికి మా భద్రతా దళాలకు ఆమె శక్తినివ్వాలని నేను తల్లి పాదాల వద్ద ప్రార్థించాను అని షా అన్నారు. సంవత్సరాలుగా ఢిల్లీలో కొంతమంది నక్సలిజం అభివృద్ధి కోసం పోరాటం నుండి పుట్టిందనే అపోహను వ్యాప్తి చేశారు అని కానీ నేను గిరిజన సోదరులకు చెప్పడానికి వచ్చాను మొత్తం బస్తర్ అభివృద్ధిని కోల్పోయింది అని అభివృద్ధి మీకు చేరకపోవడానికి ప్రధాన కారణం నక్సలిజం. నేడు దేశంలోని ప్రతి గ్రామంలో విద్యుత్, తాగునీరు, రోడ్లు, ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, ఐదు కిలో గ్రాముల ఉచిత బియ్యం, మీ వరికి క్వింటాలుకు రూ.3,100 ధర ఉన్నాయి. కానీ బస్తర్ ఈ విషయంలో వెనుకబడి ఉంది అని ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తరపున మార్చి 31, 2026 తర్వాత నక్సలైట్లు మీ అభివృద్ధిని ఆపలేరని నేను మీకు హామీ ఇస్తున్నాను అని అన్నారు . వారు మీ హక్కులను ఆపలేరు అని చాలా పని జరిగింది ఇంకా చాలా చేయాల్సి ఉంది అని షా అన్నారు. మీ స్వంత గ్రామాల నుండి తప్పుదారి పట్టించబడి నక్సలిజంలో చేరిన పిల్లలు తమ ఆయుధాలను విడిచిపెట్టి జన జీవన స్రవంతిలో చేరమని వారిని ఒప్పించాలని నేను మీ అందరికీ విజ్ఞప్తి చేయడానికి వచ్చాను అని అన్నారు .ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం భారతదేశంలో అత్యుత్తమ లొంగుబాటు విధానాన్ని అమలు చేసింది అని ఒకే నెలలో 500 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు అని ప్రతి ఒక్కరూ తమ ఆయుధాలను విడిచిపెట్టాలి అని మీ గ్రామం నక్సల్స్ రహితంగా మారిన వెంటనే ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి మీకు రూ. 1 కోటి ఇస్తుంది అని నక్సలిజం ఎవరికీ ప్రయోజనం కలిగించదు అని అన్నారు . ఈ సందర్భంగా అమిత్ షా ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను స్వీకరించాలని అభ్యర్థించారు. భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రజలు స్వదేశీ సంకల్పాన్ని స్వీకరిస్తే, భారతదేశం ఉత్తమ ఆర్థిక వ్యవస్థగా మారకుండా ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. అంతకుముందు, కేంద్ర హోంమంత్రి మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత బస్తర్ దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ కార్యక్రమం 'మురియా దర్బార్'లో కూడా ఆయన పాల్గొని ప్రజలతో సంభాషించారు.

# ఉద్యోగులు క్రీడల్లో రాణించాలి





**ఇల్లెందు, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:** ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని ఏరియా జియం వీసం కృష్ణయ్య అన్నారు. ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24ఏరియా గ్రౌండ్‌లో మణుగూరు, ఇల్లెందు ఏరియాల రీజినల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ రోజువారి విధులలో భాగంగా ప్రతిరోజు 30 నిమిషాల పాటు తప్పకుండా వ్యాయామం చేయడంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడల వల్ల క్రీడాకారులకు ఒక క్రమశిక్షణా ఏర్పడుతుందని, ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఈ క్రీడలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. యువ ఉద్యోగులు క్రీడలపై మక్కువ చూపి క్రీడలలో రాణించి ఏరియాకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం డి.రామస్వామి, యాక్టింగ్ డీజీయం (పర్సనల్) బోడ శ్యాం ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాఠశాలలో చోరీ

- వంట సామాన్లు ఎత్తుకెళ్లిన దొంగలు
- పోలీసులకు ఫిర్యాదు..



**జూలూరుపాడు, అక్టోబర్ 4(ప్రజా జ్యోతి):** జూలూరుపాడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దొంగల పడి వంట సామాన్లు ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. పాఠశాలలకు దస రా సెలవు కావడంతో గత 12 రోజులు పాఠశాలలో మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం రోజు పా ఠశాలలు తిరిగి పునరారంభమయ్యాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేందుకుగాను మధ్యాహ్న భోజన వర్కర్లు లక్ష్మి వంటగది వద్దకు వెళ్ళింది. వంటగది తలుపులు పగలగొట్టి ఉంటాను చూసి ఆవకాయని లక్ష్మి సమాచారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసయ్య కు తెలిపింది.వంటగది వద్దకు వెళ్లి పరిశీలించగా వేసిన తాళం వేసినట్టే ఉంది కానీ తలుపుల చెక్కలు పగలగొట్టి ఉండటాన్ని ఉపాధ్యాయులు గమనించారు. తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు సుమారు 10000 విలువలు చేసే వంట సామాగ్రిని అపహరించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో అదునుగా భావించిన దుండగులు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పేర్కొన్నారు.ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య తెలిపారు.

## కమ్యూనిస్టులు ఐక్యం కావాలి: షాబీర్ భాష



**గుండాల ప్రజా జ్యోతి 4** మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా కమ్యూనిస్టులంతా ఐక్యం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నారు శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు ఆపరేషన్ కగారు పేరుతో గిరిజన ప్రజలను అడవికి దూరం చేసే కుట్రలు మానుకోవాలన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు మండలంలో సిపిఐ సత్తా చాటుతామని పేర్కొన్నారు భారతదేశంలోనే 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని అన్నారు పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన అన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని మండలంలో సిపిఐ పార్టీ సత్తా చాటాలన్నారు సిపిఐ పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానిస్తూ వారిని కాపాడుకుంటామన్నారు ఈ సందర్భంగా మోకాళ్ళ సమ్మయ్య ఎస్కే సాహెబ్ ఇరువురి సారథ్యంలో 30 మంది చేరారు ఈ కార్యక్రమంలో సరి రెడ్డి పుల్లారెడ్డి రేసు ఎల్లయ్య వాగబోయిన రమేష్ కొమరం హనుమంతు షాహిద్ శ్రీనివాస్ బచ్చలి రామయ్య దశరథ్ రవి వర్మ లక్ష్మయ్య సమీర్ హరీష్ షబ్బీర్ ప్రణయ్ విక్రమ్ పాల్గొన్నారు.

## డైలీవేజ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన



**భద్రాచలం, అక్టోబరు 4, ప్రజా జ్యోతి:** అశ్రమ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హాస్టల్ వర్కర్లు శనివారం భద్రాచలంలోని బాలికల పాఠశాల వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. హాస్టల్ వర్కర్ల జేఏసీ నాయకులు హీరాలాల్, మడే పాపారావులు మాట్లాడుతూ నెలల తరబడి వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డైలీవేజ్ కార్మికులకు శాశ్వత నియామకాలు కల్పించాలని, వేతనాలను సకాలంలో చెల్లించాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రయ్య, సోయం, ముత్తయ్య, మంగమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీపై గులాబీ జెండా ఎగరాలి



**భద్రాచలం, అక్టోబరు 4, ప్రజా జ్యోతి:** భద్రాచలం జడ్పీటీసీ స్థానంను గులాబీ జెండా కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి సెగ్మెంట్‌లో ఎంపీటీసీ స్థానాలకు పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పార్టీ బలాన్ని గ్రామస్థాయిలో మరింతగా పెంచి విజయాన్ని సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీనేక్స్ నవతరం ఇండియా వారి దిగుబడి పై అవగాహన



**ఆళ్ళపల్లి. అక్టోబర్04. ప్రజా జ్యోతి:** ఆళ్లపల్లి మండల పరిధిలోని సందిబంధం గ్రామంలోని బొమ్మల నరసింహారావు అనే రైతు టాపర్ సింహ రకం (1134) మక్కల పంటను ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారు శనివారం స్వయంగా పంట వద్దకు వెళ్లి పరిశీలించారు. తదనంతరం మొక్కజొన్న పంట జీనేక్స్ సీడ్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారి పంట దిగుబడిపై 500 మంది రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. జినేక్స్ వారి నవతరం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల కంకి పొడవుగా బలమైన గింజలతో ఉన్నాయని దీనివల్ల అధిక దిగుబడి వచ్చిందని రైతులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి సాగుచేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే రైతులకు అసలైన ఆనందం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యజమాన్యం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం ఏజెన్సీ గ్రామీణ రైతులతో పాటు డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రాఖ్యతలు లభించిందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు వ్యామస్వామి జనార్ధన్ రావు, గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, అనుమోల వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటాచారి, అనుమోల వెంకటేశ్వరరావు, కార్తీక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియకు సహకరించండి: ఎంపీడీవో జమలారెడ్డి



**బూర్గంపహాడ్, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో జమలారెడ్డి కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, అన్ని పార్టీలు నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, ఏవో శంకర్, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్లలో వైభవంగా దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు

- 13 రోజుల పూజల అనంతరం కోలాటాల నడుమ ఊరేగింపు
- మహాఅన్నదాన కార్యక్రమం





**కొత్తగూడెం, అక్టోబర్ 4( ప్రజాజ్యోతి):** లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల గ్రామంలో దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శనివారం అమ్మవారిని విశేషంగా అలంకరించి ఊరేగింపును ప్రారంభించారు. కోలాటం, జానపద నృత్యాలు, డప్పుల మోతతో ఊరేగింపు మరింత వైభవంగా సాగింది. గ్రామమంతా భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**బూర్గంపహాడ్, అక్టోబర్4, (ప్రజా జ్యోతి):** మారుమూల ఆదివాసి,గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ఎడిఎంహెచ్వో డాక్టర్ సైదులు అన్నారు.శనివారం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు మొరంపల్లి బంజర పీహెచ్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పీహెచ్ సీకి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును,రికార్డులను పరిశీలించారు.(వర్షాకాలం నడుస్తున్నందున పీహెచ్సీ పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ మరియు మలేరియా, టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందున పీహెచ్సీలలో పని చేసే మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది



సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఐదు నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పీహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, ప్రసూతి కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, పీహెచ్సీకి వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగిన్ని మందులు అందించాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పీహెచ్ సిలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ సాహితి, పాయం శ్రీనివాస్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే మా లక్ష్యం

- బీజేపీ చర్ల మండల అధ్యక్షుడు నూప రమేష్



**చర్ల, అక్టోబర్ ం4:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం మండల కేంద్రం లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షులు నూప రమేష్ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీం మాట్లాడుతూ మండలంలోని భారతీయ జనతా పార్టీ 12 ఏం పీ టి సి లను జడ్పీటీసీ రిజర్వేషన్ ప్రకారం గుర్తించి అన్ని స్థానాలో అభ్యర్థులను ఖరారు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈరోజు నుండి నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామపంచాయతీ కి వచ్చే నిధులు గురించి ప్రజలకు చెప్పాలి అని చర్ల మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అవకాశం ఇవ్వమని మండల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఆశీస్సులు ఎప్పుడూ మన మీద ఉంటాయని అయన అన్నారు. ముందుగా జడ్పీటీసీ ఎంపీటీసీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనత పార్టీ ఘన విజయాన్ని సాధించేందుకు విధివిధానాల గురించి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు పార్టీ బలాన్ని గ్రామ స్థాయి నుంచి మరింతగా పెంపొందించుకోవాలని కార్యకర్తలందరూ సమష్టిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నికల ప్రభారీ గునూరి రమణ. ఎంపీటీసీ ల ఇంచార్జి సరియం ధర్మరాజు.ప్రధాన కార్యదర్శి. ఇర్పా సుబ్బారావు. కార్యదర్శులు. ముత్తారపు శ్రీనివాస చారి. కుప్పా మాధవరావు. చింతూరి విశ్వనాధ్. బంధా మధు.గార రాంబాబు. పి జోగారావు. పూజారి క్రిష్ణ. చుక్కాశ్రీను.మడి శంకర్.జి అన్నపూర్ణ.తదితరులు పాల్గొన్నారు

## రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం,అక్టోబరు 4, ప్రజా జ్యోతి:** భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామివారికి శనివారం స్వర్ణ తుల సార్చన నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరవశించిపోయారు. అంతే కాక, నిత్యకల్యాణ మండపంలో స్వామివారి నిత్యకల్యాణం వైభవంగా జరిపారు. ముందుగా వైష్ణవ సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, జీలకర్ర–బెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనాలతో కళ్యాణ క్రతువు జరిపారు.

## ఘనంగా అమ్మవారి గ్రామోత్సవం



**గుండాల. ప్రజా జ్యోతి. 4.** మహా లక్ష్మమ్మ అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు శనివారం మండల కేంద్రంలోని రామాలయం వద్ద నూతనంగా నిర్మించిన మహాలక్ష్మమ్మ అమ్మవారి గుడి వద్ద పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు భక్తులు అధికంగా పాల్గొన్నారు జలాధివాసం కార్యక్రమంలో మహిళలు అధికంగా పాల్గొన్నారు ప్రతి ఇంటి నుండి నీళ్ల బిందెతో గుడి వద్దకు చేరుకొని అమ్మవారి జలాధివాసం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కుడి నిర్మాణ దాత పోలు రమేష్రేణుక దంపతులచే పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుకొల్లూరి వెంకటేశ్వర్లు కోడూరి శ్యామ్ యాసారపు సురేష్ మానాల వెంకన్న బత్తిని సాయన్న గుండెబోయిన లక్ష్మణ్ గడ్డం సాయి వంశీ పిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి అంత్యక్రియల్లో మడత



**ఇల్లందు,ప్రజాజ్యోతి:** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌ డ్ తుంగతుర్తికి వెళ్లి మృత దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొ న్నారు. దామోదర్ రెడ్డి మృతికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఘనంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారిని దర్శించుకున్న జబర్దస్త్ ఫ్రేమ్ వినోద్
- భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు





**ఇల్లందు ,అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:** 24 ఏరియా చరిత్రలో మొట్టమొదటిసారి స్థానికులంతా సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న దశరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజుల పాటు శ్రీ దుర్గాదేవి 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమ్మవారిని రోజుకు ఒక అవతారంలో అలంకరించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలంకరణ, సరస్వతి పూజ,హనుమాన్ చాలీసా, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయం సాయంత్రం భారీ సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఇది ఇలా ఉండగా నిర్వాహకులు దసరాల శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి కుటుంబానికి ఇక్కడికి హాజరైన భక్తులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### ››› అమ్మవారిని దర్శించుకున్నది జబర్దస్త్ వినోద్

24 ఏరియాలో ఏర్పాటు చేసిన దసరా శివరన్నవరాత్రి ఉత్సవాల మండపం వద్దకు జబర్దస్త్ ఫేమ్ వినోద్ అలియాస్ వినోదిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఇక్కడ ప్రేక్షకులను అలరించారు. భవిష్యత్తులో జరిగే ఈ కార్యక్రమానికి ఇల్లందుకు విచ్చేస్తే తప్పకుండా ఈ ఏరియాకు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారని తెలుపుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు




**చర్ల, అక్టోబర్ 04:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నాని పెళ్లి భద్రం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .ఈ సందర్భగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సిపిఐ శ్రేణులు ఎంపీటీసీ,సర్పంచ్ ,స్థానాలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ బలంగా ఉన్న ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల్లో సిపిఐ అభ్యర్థులు పోటీ చేస్తారని సిపిఐ లో పోటీ చేసే ఆశావాహులు అభ్యర్థులు ఉన్నారని పార్టీ నిర్ణయం మేరకు సిపిఐ అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మిత్రపక్షంగా ఉండే పార్టీతో పొత్తులు పెట్టుకునే అవకాశం కూడా ఉందన్నారు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ ,మండల కార్యదర్శి నుప పోతయ్య, సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పాలవంచ రామారావు ,మండల సహాయ కార్యదర్శి సల్ల లక్ష్మీనారాయణ, కోటి ముత్యాలరావు, మండల కార్యవర్గ సభ్యులు పాలెం సత్యనారాయణ, కల్లూరి సీతారాములు ,మోట్ల రాజు, ఉప్పులూరి నాగరాజు, కోట శంకర్ ,కోడి రెక్కల రాజారావు, మడకం నానాజీ, కట్టం నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పోడియం ఆదిలక్ష్మి, దబ్బా శంకర్, నూప కన్నారావు ,మల్లన్న నాగేశ్వరరావు, ఎస్ కె జాకీర్ హుస్సేన్ ,ఎస్.కె ఖాజా , నుప రాము ,గుండి సమ్మయ్య ,దబ్బా నాగేశ్వరరావు , నూప మోతీరు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ముగ్గురుకు గాయాలు

- ఆస్పత్రికి తరలింపు.

**జూలూరుపాడు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు ఒక బాలుడు పత్తి చేను వద్ద కాపులాగా వెళ్లారు ఈ సాయంత్రం సమయంలో ఒక్కసారిగా వర్షాలు ప్రారంభం కావడం ఈ క్రమంలో పొలంలో ఉన్న చెట్టు కిందకు వెళ్లారు చెట్టు కిందకు వెళ్లేసరికి పిడుగు పడటంతో ముగ్గురికి నడుము కింద భాగంలో గాయాలైనట్లు కొర్రా ఝాన్సీ,కొర్రా కవిత,కొర్రాసంతోష్ కుమార్ లను కొత్తగూడెం ఆస్పత్రికి తరలించి నట్లుగా గ్రామస్తులు తెలిపారు.